నిధులు మంజూరు చేయాలి

సీఎంను కోరిన ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి దుర్గానగర్‌లో ఫ్లై ఓవర్ నిర్మాణానికి నిధులు విడుదల చేయాలని కోరుతున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

మైలార్‌దేవ్‌పల్లి, ఫిబ్రవరి 12: రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు తమ శాయశక్తుల కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ సూచించారు. తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో బుధవారం మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే కలిశారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులపై ఆయనకు విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ మైలార్‌దేవ్‌పల్లి నుంచి దుర్గానగర్ వరకు ఫ్లై ఓవర్ నిర్మాణం, ఆరాంఘర్ వద్ద రెండు ఆర్‌యూబీల నిర్మాణానికి కృషి చేయాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలోనూ రూ. 259 కోట్ల నిధులు మంజూరు చేశారు కానీ విడుదల చేయలేదన్నారు. ప్రస్తుతం పెరుగుతున్న జనాభా, ట్రాఫిక్ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నిధులను మంజూరు చేయాలని సీఎంను కోరామన్నారు. ఆయన సానుకూలంగా స్పందించారని త్వరలోనే నిధులు విడుదల చేస్తామన్ని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

జవాబు పత్రాల నకలు పొందేందుకు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని అన్ని పీజీ కోర్సుల పరీక్షల జవాబు పత్రాల నకలు పొందేందుకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఏ, ఎమ్మెస్సీ, ఎంకామ్, ఎంఎస్.డబ్ల్యూ, ఎంలిబ్ఐఎస్సీ, ఎంజేఅండ్ఎంసీ, ఎంకామ్ (ఐఎస్) తదితర కోర్సుల రెండు, నాలుగో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. జవాబు పత్రాల నకలు పొందేందుకు ఒక్కో పేపరు రూ.1,000 చొప్పున చెల్లించి ఈ నెల 18లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ ఫలితాలపై చాలెంజ్‌వాల్యుయేషన్ కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపర్కు రూ.10వేల చొప్పున చెల్లించి ఈ నెల 25 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

బంజారాహిల్స్‌లో జలమండలి ట్యాంకర్ డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఏసీపీ హరిప్రసాద్

హైదర్‌గూడ ప్రాంతంలో ట్రాఫిక్ దిమ్మెలను ఏర్పాటు చేయిస్తున్న ఇన్‌స్పెక్టర్ రాజేందర్‌గౌడ్

డ్రైవర్ల కౌన్సెలింగ్‌లో వెస్ట్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ కట్టా హరిప్రసాద్

బంజారాహిల్స్, ఫిబ్రవరి 12: రద్దీ సమయాల్లో ప్రధాన రోడ్లమీద రాకపోకలకు అడ్డంకులు కలిగించేలా ట్యాంకర్లను పార్కింగ్‌లు చేయవద్దని , ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. బుధవారం వెస్ట్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ కట్టా హరిప్రసాద్ ఆధ్వర్యంలో జలమండలికి చెందిన ట్యాంకర్ డ్రైవర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. వేసవి కాలంలో ట్యాంకర్ల సంఖ్య ఎక్కువగా ఉంటుందని, రద్దీ సమయాల్లో ఎక్కడపడితే అక్కడ ట్యాంకర్లను పార్క్ చేయడం వల్ల సాధారణ ట్రాఫిక్‌కు ఇబ్బందులు వస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని ఏసీపీ హరిప్రసాద్ పేర్కొన్నారు. ట్యాంకర్ డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, రాంగ్‌రూట్‌లో వెళ్లి ప్రమాదాలకు కారణం కావద్దన్నారు. యూటర్న్‌లు తీసుకునేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. బీఎన్ఎస్ చట్టాలు కఠినంగా అమలు అవుతున్న తరుణంలో నిర్లక్ష్యంగా వ్యవహరించి జీవితాలను పాడుచేసుకోవద్దని సూచించారు.

ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక చర్యలు

మైలార్‌దేవ్‌పల్లి: ట్రాఫిక్, ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రాజేందర్‌గౌడ్ తెలిపారు. అత్తాపూర్ డివిజన్ హైదర్‌గూడ ఈశ్వర్ థియేటర్ ప్రాంతంలో ఉన్న యూటర్న్ వద్ద ప్రమాదాలు జరుగుతుండడంతో ఈ దారిని మూసి వేశారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ రాజేందర్‌గౌడ్ మాట్లాడుతూ సర్వీస్ రోడ్డుపై ఇష్టానుసారంగా వాహనాలు నడుపుతుండడంతో అధికంగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. వీటిని నివారించేందుకు దిమ్మెలను ఏర్పాటు చేసి ఈ దారిని మూసి వేశామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా అవసరాలను గుర్తించాలి

కమిషనర్‌ను కోరిన బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం దూలిపాళ్ల

మణికొండ, ఫిబ్రవరి 12 : మణికొండ మున్సిపాలిటీలో ప్రజా అవసరాలను గుర్తించి అవసరమైన చర్యలను తక్షణమే చేపట్టాలని మణికొండ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం దూళిపాళ్ల అధికారులను కోరారు. బుధవారం ఆయన మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ కమిషనర్ శ్రీదేవిని కలిసి పలు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. మున్సిపాలిటీ పరిధిలోని వివిధ కాలనీలలో నెలకొన్న పలు సమస్యలపై ఆమెతో చర్చించారు.

- మణికొండ పురపాలక సంఘ పరిధిలో దాదాపు 350 మంది సఫాయి కార్మికులకు పెరుగుతున్న ధరలను దృష్టిలో ఉంచుకొని వారికి రూ. 24 వేల వరకు పెంచాలని విజ్ఞప్తి చేశారు. సంవత్సరానికి 15 సాధారణ సెలవులు ఉన్నప్పటికీ వారికి ఆ సదుపాయం ఇవ్వడం లేదని కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు.
- అవుట్ సోర్సింగ్‌లో ఉన్న వారందరినీ పర్మినెంట్ చేయాలని కోరారు.
- మణికొండలో ఉన్న ఇండ్లకు ఆస్తి పన్నును పెంచే ముందు ఏ రకమైన నోటీసు ఇవ్వకుండా, ఎర్లీ బర్డ్ స్కీమ్ ద్వారా పూర్తి సంవత్సరమునకు కట్టిన ఆస్తి పన్నును సగంకు ఆమోదించి మిగితా సగం పక్కన పెట్టి ఆస్తి పన్ను పెంచి ఆపై వడ్డీతో సహా కట్టమని ఒత్తిడి చేయడం సరికాదన్నారు.
- ఇటీవల పురపాలక సంఘానికి రూ. 230 కోట్లు స్టాంపు డ్యూటీ ద్వారా వచ్చిన బడ్జెట్ దృష్టిలో ఉంచుకొని రోడ్ల మరమ్మత్తులు, రోడ్ల వెడల్పు , కొత్త రోడ్లు వేస్తూ, హై టెన్షన్ లైన్ల కింద అల్కాపూర్ టౌన్‌షిప్ – నార్సింగ్ సెక్షన్ వెంకటేశ్వర కాలనీల్లో చేపట్టాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, పట్లోళ్ల రూపారెడ్డి, అందె లక్ష్మణ్ రావు, ఉపేంద్రనాథ్‌రెడ్డి ,గోరు కంటి విఠల్, సంఘం శ్రీకాంత్, బొడ్డు శ్రీధర్, ఆరీఫ్ మహమ్మద్, సుమనళిని, భాను చందర్, సయ్యద్ రఫీక్, అశ్వక్ అలీ, రవి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

బండ్లగూడలో సమస్యలు పరిష్కరించండి

బండ్లగూడ,ఫిబ్రవరి 12 :బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారన్నారు. ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షులు రావుల కోళ్ల నాగరాజు నాయకులతో కలిసి కమిషనర్ శరత్ చంద్రకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్పొరేషన్ పరిధిలో విపరీతమైన దోమలు పెరిగిపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.వీధి దీపాలు లేకపోవడంతో రాత్రి వేళలో ప్రజలు ఇంటి నుంచి బయటకు వచ్చేందుకు జంకుతున్నారని వివరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి రాముడు యాదవ్, మహిళా నాయకురాళ్లు శాంతినాయక్,రవికుమార్,చంద్రరావు,మల్లీశ్వరి,బీసీ సంఘం నాయకులు చందు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని కమిషనర్ శరత్‌చంద్రకు వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మున్సిపల్ భవన ప్రారంభోత్సవానికి ఎందుకు పిలవలేదని..

బండ్లగూడ: బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన భవనం ప్రారంభోత్సవానికి తమకు ఎందు కు సమాచారం ఇవ్వలేదని ఎమ్మెల్సీ రహమత్ బిగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన తన ప్రతినిధి అయిన రఫీక్‌తో కమిషనర్ శరత్‌చంద్రకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల బండ్లగూడ జాగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కార్పొరేషన్ నూతన భవనం ప్రారంభోత్సవం, మంచినీటి ఫిల్టర్ బెడ్ ల ప్రారంభోత్సవానికి పిలవకపోవడంపై వివరణ ఇవ్వాలన్నారు. స్పందించిన కమిషనర్ శరత్‌చంద్ర నూతన భవనం ప్రారంభోత్సవానికి కలెక్టర్ కార్యాలయం నుంచి వచ్చిన శిలాఫలకాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. వెంటనే అధికారులతో చర్చించి ఎమ్మెల్సీ పేరుతో నూతన శిలాఫల కాని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 13లో వీడీసీసీ రోడ్డుపనులను ప్రారంభిస్తున్న మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

బంజారాహిల్స్,ఫిబ్రవరి 12: నగరవాసుల కోసం మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా రోడ్లు, పార్కుల అభివృద్ధికి కృషి చేస్తున్నామని జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. బుధవారం బంజారాహిల్స్ డివిజన్ పరిధిలోని రోడ్డు నంబర్ 13లో రూ. 80లక్షల వ్యయంతో చేపట్టిన వీడీసీసీ పనులకు మేయర్ శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రేమ్‌నగర్ పార్కులో మొక్కలు నాటిన మేయర్ మాట్లాడుతూ.. నగరంలోని ప్రధాన రోడ్లతో పాటు అంతర్గత రోడ్లను మెరుగుపర్చేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, వాటితో పనులను వేగవంతం చేస్తున్నామన్నారు. రోడ్లతో పాటు గ్రీనరీని పెంచేందుక అన్ని కాలనీలు, బస్తీల్లోని పార్కులను అభివృద్ధి చేస్తామన్నారు. అన్ని డివిజన్లలో ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ – 18డీఎంసీ ప్రశాంతి, ఈఈ విజయ్‌కుమార్, ఏఎంహెచ్ డా.భార్గవ్‌నారాయణ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎంపీడీవో కార్యాలయంలో అఖిలపక్ష సమావేశం

ఎంపీడీవో మున్ని

శంషాబాద్ రూరల్, ఫిబ్రవరి 12 : ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల కోసం అధికారులు సంబంధిత జాబితా తయారు చేసే పనిలో నిమగ్నమైనట్లు ఎంపీడీవో మున్ని తెలిపారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయం లో శంషాబాద్ మండలంలోని ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నిక కోసం అవసరమైన ఏర్పా ట్లు సిద్ధం చేస్తున్నారు. శంషాబాద్ మండలంలో మొత్తం ఎంపీటీసీలు 9, జడ్పీటీసీ ఎన్నిక కోసం ఓటర్ లిస్టుతో పాటు పోలింగ్ స్టేషన్ సంఖ్యను తయారు చేసి ఉన్నతాధికారులకు పంపించగా వారి నుంచి వచ్చిన నివేదికను బట్టి అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. శంషాబాద్ మండలంలోని నర్కూడ, కవ్వగూడ, రామంజాపూర్, జూకల్, పెద్ద షాపూర్, ముచ్చింతల్, పెద్దతూప్ర, పాలమాకుల ఒకటి, పాలమాకుల రెండు మొత్తం 9

ఎంపీటీసీ ,జడ్పీటీసీ ఎన్నిక కోసం జాబితాను తయారు చేస్తున్న ఎంపీడీవో మున్ని, ఎంపీవో ఉషాకిరణ్ తదితరులు

ఎంపీటీసీలు, ఒక జడ్పీటీసీ ఎన్నిక కోసం పురుషులు 16,610 మంది ఓటర్లు, స్త్రీలు 16,957, ఇతరులు ఒక ఓటు మొత్తం 33,568 మంది ఓటర్లు ఉన్నారు. పోలింగ్ స్టేషన్లు 61 ఉన్నట్లు తెలిపారు.ఎంపీటీసీ ,జడ్పీటీసీ ఎన్నికకోసం గురువారం ఉదయం 10:30 గంటలకు ఎ ంపీడీవో కార్యాలయంలో అఖిలపక్ష నాయకులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

బీఎఫ్ఏ పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీఎఫ్ఏ పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఎఫ్ఏ అప్లైడ్ ఆర్ట్స్, పెయింటింగ్ అండ్ ఫొటోగ్రఫీ కోర్సుల మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను ఈనెల 19వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్ సైట్ లో చూసుకోవాలని సూచించారు.

మయూక సిల్వర్ జ్యువెలరీ స్టోర్ ప్రారంభం

ఈనెల 28 వరకు కొనసాగనున్న ఆఫర్లు

సిటీబ్యూరో, ఫిబ్రవరి 12(నమస్తే తెలంగాణ): వెండి ఆభరణాలను సామాజిక స్థాయితో సంబంధం లేకుండా అందరికీ అందుబాటు ధరల్లో అందించాలన్నదే ప్రధాన లక్ష్యమని మయూక సిల్వర్ జ్యువెలరీ మేనేజింగ్ డైరెక్టర్ అభిజిత్ అన్నారు. ఈ మేరకు బుధవారం జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్10లో మయూక సిల్వర్ జ్యువెలరీ నూతన స్టోర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగారానికి విపరీతమైన ధర పెరగడంతో సిల్వర్ జ్యువెలరీకి డిమాండ్ పెరిగిందన్నారు. లక్ష రూపాయల సిల్వర్ జ్యువెలరీ కొనుగోలుపై డైమండ్ రింగ్ ఉచితంగా ఇస్తున్నట్లు వెల్లడించారు. ప్రీమియం సిల్వర్ జ్యువెలరీ నగరంలోనే పేరుగాంచిందని, రాష్ట్రంలో ఇది మూడో స్టోర్ అని చెప్పారు. నాణ్యత, బ్రాండ్, నిబద్ధతతో పాటు డిజైనర్ ఆభరణాలను అందరికీ మెచ్చే విధంగా మయూక సిల్వర్ జ్యువెలరీ ప్రత్యేకమైన స్టోర్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. మయూక సిల్వర్ జ్యువెలరీ ఉత్తేజకరమైన ఆఫర్లను ఈ నెల 28వరకు కొనసాగిస్తుందని చెప్పారు. లక్ష విలువైన కొనుగోలుపై డైమండ్ రింగ్, రూ. 50వేల కొనుగోలుతో వాచ్, రూ.25వేల కొనుగోలుతో బంగారు ఫొటో ఫ్రేమ్‌ను ఉచితంగా పొందవచ్చన్నారు.

కొత్వాల్‌గూడలో రెడీమిక్స్ ప్లాంట్లు సీజ్

కొత్వాల్‌గూడ రెవెన్యూ పరిధిలో రెడీమిక్స్ ప్లాంట్‌ను సీజ్ చేసి ముద్రవేస్తున్న రెవెన్యూ అధికారులు

శంషాబాద్ రూరల్, ఫిబ్రవరి 12 : పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారుల ఆదేశాలతో కొత్వాల్‌గూడలో రెడిమిక్స్ ప్లాంట్లు సీజ్‌చేసినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. బుధవారం శంషాబాద్ తహసీల్దార్ రవీందర్ దత్ ఆదేశాలతో ఆర్ఐలు కృష్ణ,సారిక వారి సిబ్బందితో కలిసి శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కొత్వాల్‌గూడ రెవెన్యూ పరిధిలోని 21 రెడిమిక్స్ ప్లాంట్లను సీజ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్వాల్‌గూడ గ్రామ రెవెన్యూ పరిధిలో ఏర్పాటు చేసిన రెడీమిక్స్ ప్లాంట్లతో చుట్టు పక్కల దుమ్ముధూళితో నిండిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఔటర్ రింగ్‌రోడ్డుపై నుంచి వెళ్లే ప్రయాణికులు రాత్రి సమయంలో గాలితో కలిసి వస్తు దుమ్ముతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఉన్న తాధికారులకు నివేదిక వెళ్లడంతో పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు ఆదేశాల మేరకు 21 ప్లాంట్లను సీజ్ చేసినట్లు తెలిపారు. సీజ్ చేసిన వారిలో రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

ప్రేమ్‌నగర్ బస్తీకి చెందిన డి. లక్ష్మప్ప ఓ ప్రైవేట్ దవాఖానలో క్యాంటిన్‌లో పనిచేస్తున్నాడు. పెద్దకొడుకు లోకేష్ కష్టపడి చదివి సీఏలో అత్యధిక మార్కులు సాధించడంతో పాటు ఇన్ఫోసిస్ ఉద్యోగ అవకాశం కల్పించింది. పట్టుదలతో రాణించిన అతడిని బుధవారం మేయర్ గద్వాల్ విజయలక్ష్మి సన్మానించారు.– ఖైరతాబాద్

శివస్వాముల మహాపడి పూజలో కార్తీక్‌రెడ్డి

శివస్వాముల ఆధ్వర్యంలో బుధవారం శంషాబాద్ పట్టణంలోని శ్రీ వెండికొండ సిద్ధేశ్వరస్వామి ఆలయంలో మహా పడిపూజ నిర్వహించారు. పూజా కార్యక్రమానికి బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కార్తీక్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ డైరక్టర్ సతీష్,పార్టీ అధ్యక్షుడు మోహన్‌రావు, మంచర్ల శ్రీనివాస్,శంకర్‌రెడ్డి, చక్రధర్‌రెడ్డి, పవిత్రసాగర్, గుంటి చరణ్, వెంకట్‌రెడ్డి, రాచమల్ల రమేష్‌లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.–శంషాబాద్ రూరల్

ఇలా వేశారు..అలా విరిగాయి

బాబుల్‌రెడ్డినగర్‌లో విరిగిపోయిన మ్యాన్‌హోల్ మూతలను చూపిస్తున్న స్థానికులు

మైలార్‌దేవ్‌పల్లి, ఫిబ్రవరి 12: మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బాబుల్‌రెడ్డినగర్‌లో ఇటీవల నూతనంగా రోడ్డు వేయడంతో పాటు, డ్రైనేజీ మ్యాన్‌హోళ్లు నిర్మించారు. మ్యాన్‌హోల్స్ మూతలు సరిగ్గా అమర్చకపోవడంతో అవి కాస్త విరిగిపోయి మూతలు లేని మ్యాన్‌హోల్స్‌గా మిగిలాయి. అధికారులు పట్టించుకోక పోవడంతో కాంట్రాక్టర్‌లు తమ ఇష్టాను సారంగా నాసిరకంగా పనులను చేపట్టి చేతులు దులుపుకుంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పనులు కాస్తా వారం రోజులు కూడా ఉండకుండా పాడైపోతున్నాయని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే అధికారులు స్పందించి రహదారి, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

సమ్మక్క-సారక్క జాతర ప్రారంభం

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మానస హిల్స్‌లో బుధవారం సమక్క సారక్క జాతర వేడుకలు ఘనంగా ప్రారంభం అయ్యాయి.మేడారంలో జరిగే సమక్క సారక్క జాతర లాగానే ఇక్కడ కూడా రెండు రోజుల పాటు ఈ వేడుకలను నిర్వహించనున్నారు.మొదటి రోజు డప్పు మేళాలు,శివసత్తుల పూనకాల మధ్య సమక్క సారక్కలను ఉరేగింపుగా తీసుకొచ్చి గద్దెలపై కూర్చోబెట్టారు.ఈ జాతర వేడుకలకు రాజేంద్రనగర్ శివారు ప్రాంతాల నుంచి అనేక మంది భక్తులు పాల్గొని తమ మొక్కులు చెల్లించుకున్నారు.స్థానిక ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్,నాయకులు సురేష్‌గౌడ్,నాగరాజు,గండయ్య ముదిరాజ్,రాముడు యాదవ్,పచ్చ శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అన్నదానం చేశారు.–బండ్లగూడ, ఫిబ్రవరి12

సమాజాభివృద్ధికి విద్య దోహదం

గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

ఖైరతాబాద్, ఫిబ్రవరి 12 : సమాజాభివృద్ధికి విద్య ఎంతో దోహదపడుతుందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. కౌన్సిల్ ఫర్ ఇండస్ట్రీయల్ అండ్ ట్రేడ్ డెవలప్‌మెంట్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్ ఇండియా ఆధ్వర్యంలో సోమాజిగూడలోని ఓ హోటల్‌లో ''సీఐటీడీ ఎడ్యుకేషనల్'' ప్రమోషన్ అవార్డు''ల ప్రదానోత్సవం వేడుకగా జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన గవర్నర్ మాట్లాడుతూ సమాజంలో విద్యకు ఎంతో ప్రాధాన్యతనుందని, నాణ్యమైన విద్యనందించేందుకు విద్యావేత్తలు తమవంతు కృషి చేయాలన్నారు. విద్య వృత్తిపరమైంది మాత్రమే కాదని, జ్ఞానం పెంపొందించే సాధనమన్నారు. విద్యను బోధించే అధ్యాపకులు, విద్యాభివృద్ధికి కృషి చేసే విద్యావేత్తలను సత్కరించుకోవడం అభినందనీయమన్నారు. అనంతరం పలువురు అధ్యాకులు, విద్యావేత్తలకు మెమెంటో, ప్రశంసా పత్రాలతో ఉత్తమ అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఎం. గోపాలకృష్ణ, కౌన్సిల్ ఫర్ ఇండస్ట్రీయల్ అండ్ ట్రేడ్ డెవలప్‌మెంట్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్ ఇండియా అధ్యక్షులు డాక్టర్ సూరత్ సింగ్ మల్హోత్ర, డైరెక్టర్లు మహేశ్ లోహియా, డాక్టర్ బి. బీమ్ రెడ్డి, సెక్రటరీ జనరల్ తహూరా మహీన్, సహాయ కార్యదర్శి హుస్సైనీ భక్తియార్ తదితరులు పాల్గొన్నారు.

అవార్డును అందజేస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

మహర్లకు అండగా ఎమ్మార్పీఎస్

ఖైరతాబాద్, ఫిబ్రవరి 12: రాష్ట్రంలో అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్న నేతకాని మహర్ సమాజానికి అండగా నిలుస్తామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ అన్నారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మహర్ నేతకాని కుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంద కృష్ణ మాట్లాడుతూ 1994లో ఒక చిన్న గ్రామంలో ఒక ఇంట్లో ప్రారంభమైన ఎమ్మార్పీఎస్ పోరాటం 30 ఏండ్లలో దేశాన్ని ప్రభావితం చేసే ఉద్యమంగా మారిందన్నారు. అదే స్ఫూర్తితో తమ హక్కులను సాధించుకోవాలన్నారు. తన ఉద్యమంలో మాదిగలే కాదు, మాలల శ్రేయస్సు కోసం కూడా పనిచేశానన్నారు.

59 కులాల్లో రిజర్వేషన్లు అత్యధిక ఫలాలు పొందింది మాలలేనని, మరోసారి ఆ సామాజికవర్గం వల్ల మహర్లకు సైతం అన్యాయం జరిగే అవకాశం ఉందన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ విఠల్, సీనియర్ జర్నలిస్టు ఇస్మాయిల్, మహర్ నేతకాని కుల సంఘం నాయకులు నారాయణ దుర్గ, దీపక్ కుమార్, దుర్గం రాజేశ్, సాయిని ప్రసాద్, సోంబాయి తదితరులు పాల్గొన్నారు.

పూరిస్థాయిలో అవగాహన లేక..

ఖైరతాబాద్, ఫిబ్రవరి 12: సాఫ్ట్‌వేర్ చదువులు చదివినా చాలా మందికి ఉద్యోగాలు దొరకడం లేదని, అలాంటి యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించడం ద్వారా అనేక అవకాశాలు పొందేలా సహకరించవచ్చని అల్లాడి క్లౌడ్ సొల్యూషన్స్ సీఈవో మల్లేశయ్య అల్లాడి తెలిపారు. బుధవారం సాయంత్రం ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు బీఎస్సీ కంప్యూటర్స్, ఇంజినీరింగ్ చదివినా వారికి పూర్తి స్థాయిలో జ్ఞానం ఉండదని, సరైన అవగాహన లేక ఉద్యోగాలు రాక, సరైన వేతనాలు అందకుండా పోతున్నాయన్నారు. అలాంటి వారికి నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇచ్చి ఉద్యోగాలకు పంపిస్తే వారికి బంగారు భవిత సొంతమవుతుందన్నారు. తమ సంస్థ ఆధ్వర్యంలో ఐదు నెలల వ్యవధి కలిగిన కోర్సును ప్రవేశపెట్టామని, కమ్యూనికేషన్ స్కిల్స్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్‌లో శిక్షణ ఇస్తామన్నారు.

అలనాటి సినీ నటుడు అప్పల మధు బాబు మృతి

జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 12: అలనాటి సినీ నటుడు అప్పల మధుబాబు (73) మధుమేహంతో నగరంలోని కిమ్స్ దవాఖానలో నాలుగు రోజులుగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు. పూర్వ ఖమ్మం జిల్లా ఇల్లందుకు చెందిన మధు 1980 దశకంలో తొలి సినిమా మన్మాత్ముడులో హీరోగా, రెండవ సినిమా కొండపిడుగు లో రఘువరన్‌తో రెండో హీరోగా నటించాడు. 1990 దశకం వరకు కొన్ని సినిమాలలో క్యారెక్టర్, కామెడీ పాత్రల్లో నటిస్తూ.. దర్శకుడిగా, నిర్మాతగా కుమారుడు కిరణ్ హీరోగా కొన్ని సినిమాలకు పని చేశారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయనకు భార్య భవానీ, వైజాగ్‌లో స్థిరపడ్డ రేఖ, లక్ష్మి అనే ఇద్దరు కుమార్తెలు, హైదరాబాద్ లో వ్యాపార రంగంలో స్థిర పడ్డ ఒక కుమారుడు కిరణ్ వున్నారు. మధు మృతి వార్త తెలియడం తో యూసుఫ్‌గూడ వెంకటగిరి లోని ఆయన నివాసానికి పలువురు సినీరంగానికి చెందిన మిత్రులు, స్నేహితులు వెళ్లి మధు పార్థివ దేహానికి నివాళులర్పించారు. బుధవారం సాయంత్రం మహాప్రస్థానంలో అంత్యక్రియలు నిర్వహించారు.

వ్యక్తి ఆత్మహత్య

జి. శ్రీనివాస్ (ఫైల్)

ఖైరతాబాద్, ఫిబ్రవరి 12: భార్యతో విడుకులు.. కుటుంబానికి దూరంగా ఉంటూ ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల